క్లుప్తంగా

హుండీ లెక్కింపు



హుండీని లెక్కిస్తున్న సిబ్బంది

రామాయంపేట(మెదక్): పట్టణంలోని మహంకాళి ఆలయ హుండీని బుధవారం లెక్కించారు. ఆలయ ట్రస్టీ సరాపు పాండురంగాచారి ఆధ్వర్యంలో హుండీ లెక్కించగా, అందులో రూ. 99454 ఉన్నాయి. ఆలయ ధర్మకర్తలు, ఇతరులు లెక్కింపులో పాల్గొన్నారు.

పౌర హక్కుల దినోత్సవం



మాట్లాడుతున్న ఆర్‌ఐ గంగాధర్

నిజాంపేట(మెదక్): మండల పరిధిలోని కల్వకుటం గ్రామంలో బుధవారం పోలీస్ శాఖ, రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో సివిల్ రైట్స్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్‌ఐ శ్రీనివాస్ రెడ్డి, ఆర్‌ఐ గంగాధర్ పాలల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దళితులపై తక్కువగా చూస్తే వెంటనే అధికారులకు తెలియజేయాలని తెలిపారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

రామోజిపల్లి గ్రామంలో..

పెద్దశంకరంపేట(మెదక్): నిబంధనలకు విరుద్ధంగా చట్టవ్యతిరేక కార్యక్రమాలకు ఎవరూ పాల్పడొద్దని తహసీల్దార్ గ్రేస్‌బాయి, ఎస్‌ఐ శంకర్ అన్నారు. బుధవారం సివిల్‌రైట్స్‌డే సందర్భంగా బుధవారం రామోజిపల్లి గ్రామంలో ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బాసాడ రాజు, నాయకులు అశోక్, రాంచందర్, ఆర్ఐ.శరణప్ప, గ్రామకార్యదర్శి తదితరులున్నారు.

పంటల నమోదు తప్పనిసరి



వివరాలు నమోదు చేస్తున్న అధికారులు

పెద్దశంకరంపేట(మెదక్): రైతులు తప్పకుండా తమ పంటల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని ఇన్‌చార్జి ఏఓ యాదగిరి అన్నారు. బుధవారం మండల పరిధిలోని శివాయిపల్లి గ్రామంలో పంటల నమోదు వివరాలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మండలంలో ఇప్పటి వరకు 8,750 ఎకరాల్లో వరిపంట, 3,650 ఎకరాల్లో పత్తిపంటను రైతులు సాగు చేశారన్నారు. రైతులు పంటల సాగుపై వ్యవసాయ అధికారుల సూచనలు పాటించాలన్నారు. కార్యక్రమంలో ఏఈఓ మమత తదితరులున్నారు.

బ్యాంకుల వద్ద సందడి



పేటలో ఎస్‌బీఐ బ్యాంక్ వద్ద రైతులు

పెద్దశంకరంపేట(మెదక్): ప్రభుత్వం రెండో విడతలో రూ.1 లక్షా 50 వేలు మాఫీ చేయడంతో రైతులు బ్యాంకుల వద్ద బారులు తీరారు. తమ పేర్లను బ్యాంకుల వద్ద ఏర్పాటు చేసిన బోర్డులో చూసుకునేందుకు ఉదయాన్నే ఆయా గ్రామాల నుంచి రైతులు బ్యాంకుల వద్దకు వచ్చారు. పలువురు రైతులకు రుణమాఫీ కాకపోవడంతో వ్యవసాయ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గ్రీవెన్స్‌లో రుణమాఫీ వర్తింప చేయాలని ఫిర్యాదు చేశారు.

అక్రమంగా మట్టి తవ్వకాలు

శివ్వంపేట(నర్సాపూర్): మండల పరిధిలోని సికింద్లాపూర్ దేవుని చెరువులో నుంచి అక్రమంగా మట్టి తవ్వకాలు జరుపుతున్నారు. మూడు రోజుల నుంచి హిటాచి ద్వారా తవ్వకాలు చేస్తూ టిప్పర్ల ద్వారా వివిధ ప్రాంతాలను తరలిస్తున్నారు. కొందరు వ్యక్తులు ఫామ్ ల్యాండ్ అభివృద్ధికి చెరువులో నుంయి మట్టిని తరలిస్తున్నట్లు సొమ్ము చేసుకుంటున్నారని రైతులు ఆరోపించారు. ఈ విషయమై ఇరిగేషన్ ఏఈ సునీత వివరణ కోరగా దేవుని చెరువు కట్ట అభివృద్ధికి ఓ స్వచ్ఛంద సంస్థకు అనుమతి ఇచ్చామన్నారు.

'ఎమ్మెల్యేలను దూషించడం సరికాదు' : హరికృష్ణ

శివ్వంపేట(నర్సాపూర్): బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు సబితారెడ్డి, సునీతారెడ్డిలను సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క దూషించడం సరికాదని జిల్లా ఎంపీపీల ఫోరం మాజీ అధ్యక్షుడు హరికృష్ణ ఖండించారు.

వైద్యం కోసం పడిగాపులు

- గడిపెద్దాపూర్ ఆరోగ్య కేంద్రంలో రోగుల నిరీక్షణ
- సమయ పాలన పాటించని సిబ్బంది
- పర్యవేక్షించని అధికారులు
- సాక్షి విజిట్‌తో వెలుగులోకి



గడిపెద్దాపూర్ పీహెచ్‌సీకి వైద్య చికిత్స కోసం వచ్చిన రోగులు

అల్లాదుర్గం(మెదక్): ప్రస్తుత వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు, విషజ్వరాలు ప్రబలే అవకాశం ఉంది. దీంతో డాక్టర్లు, సిబ్బంది ఆరోగ్య కేంద్రాల్లో అందుబాటులో ఉండాలని, మంత్రులు, జిల్లా అధికారులు నిత్యం చెబుతున్నా.. డాక్టర్, సిబ్బంది సక్రమంగా విధులకు రావడం లేదు. వారు ఎప్పుడు వస్తారో, ఎప్పుడు వెళ్తారో తెలియని పరిస్థితి. వైద్యం కోసం ఆరోగ్య కేంద్రాల్లో గంటల తరబడి వేచిచూడాల్సిందే. బుధవారం సాక్షి గడిపెద్దాపూర్ ఆరోగ్య కేంద్రాన్ని విజిట్ వెలుగులోకి వచ్చాయి.

గడిపెద్దాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 11 గంటలు దాటినా.. డాక్టర్, ఫార్మాసిస్ట్, ల్యాబ్ టెక్నీషియన్, సూపర్ వైజర్, సిబ్బంది విధులకు రాలేదు. స్థానికంగా ఉన్న ప్రైవేట్ కంప్యూటర్ ఆపరేటర్ ఆరోగ్య కేంద్రానికి తాళాలు తీసి విధులు నిర్వహిస్తారు. ఇక సిబ్బంది, డాక్టర్ వచ్చినప్పుడే రోగులకు వైద్యం అందుతుంది. కొంత కాలంగా సిబ్బంది ఇష్టం వచ్చిన సమయానికి హాజరవుతున్నారని రోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను జిల్లా స్థాయి అధికారులు పర్యవేక్షించడం లేదని, ఎప్పుడో ఒకప్పుడు నామ మాత్రపు తనిఖీలు చేస్తూ చేతులు దులుపుకుంటున్నారనే విమర్శలున్నాయి.

ముస్లాపూర్ తండాకు చెందిన గిరిజనులు, స్థానికులు, దాదాయిపల్లి గ్రామానికి చెందిన వారు వైద్యం కోసం వచ్చిన ఎవరు రాక పోవడంతో పీహెచ్‌సీలోనే గంటల తరబడి కూర్చోవాల్సి వస్తుంది. గ్రామానికి చెందిన లక్ష్మీబాయ్ అనే యువతి రక్త పరీక్ష కోసం వచ్చిన ల్యాబ్‌టెక్నీషియన్ విధులకు రాలేదు. సిబ్బంది రాజకీయ పలుకుబడి, స్థానికంగా బడానేతలను మేనేజ్ చేసుకుంటూ విధులపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని బహిరంగా విమర్శలే ఉన్నాయి. కొంత మంది సిబ్బంది చూట్టపు చూపుగా హాజరవుతున్నారని స్థానికులు చెబుతున్నారు. వారానికి రెండు రోజులు విధులు నిర్వర్తించే సిబ్బంది ఉన్నారని వారు ఆరోపిస్తున్నారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖమంత్రి దామోదర్ రాజనర్సింహ నియోజకవర్గంలోనే ఆరోగ్య కేంద్రాల పరిస్థితి ఈ విధంగా ఉంది. పీహెచ్‌సీలు అస్తవ్యస్తంగా మారుతున్నా.. అధికారులు పట్టించుకోవడం లేదు. ఈ విషయంపై డాక్టర్ శ్రీకాంత్ మాట్లాడుతూ.. సిబ్బంది సమయానికి రావడం లేదని, ఇక నుంచి సక్రమంగా వచ్చేలా చర్యలు తీసుకుంటానని చెప్పారు.



పీహెచ్‌సీలో ఖాళీగా కుర్చీ



ఆరోగ్య కేంద్రంలో నేలపై పడవేసిన మందులు

వైద్యం కోసం వచ్చినా



వైద్యం కోసం తండా నుంచి నడుచుకుంటూ వచ్చాను. 11 గంటలైనా ఎవరు రాలేదు. వ్యవసాయ పనులకు వెళ్లాల్సి ఉంది. చికిత్స చేసుకోకుండానే వెళ్లి పోతున్న. చికిత్స చేయని ఆస్పత్రి ఎందుకో అధికారులకు తెలియాలి.

– రాములు, ముస్లాపూర్ తండా

ఈ ఆస్పత్రికి వస్తే చావాల్సిందే



ఈ ఆస్పత్రికి వస్తే చావాల్సిందే. సమయానికి ఎవరు రారు. రోజు ఇలాగే ఉంటుంది. తొందరగా చికిత్స చేసుకొని పనికి వెళ్లాలనుకుంటే ఉత్తదే. లక్షలు జీతాలు తీసుకుంటున్నా..పేదలకు చికిత్స చేయడం లేదు.

– లక్ష్మి, ముస్లాపూర్ తండా

'ఇందూస్'లో సీఐటీయూ జయకేతనం



పరిశ్రమ వద్ద నాయకుల సంబరాలు

మనోహరాబాద్(తూప్రాన్): ఇందూస్ మెడికేర్ పరిశ్రమలో జరిగిన యూనియన్ ఎన్నికల్లో సీఐటీయూ జయకేతనం ఎగురవేసిందని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి తెలిపారు. బుధవారం మండలంలోని రామాయపల్లిలోని ఇందూస్ మెడికేర్ పరిశ్రమలో నిర్వహించిన ఎన్నికలో ఐఎన్‌టీయూసీపై సీఐటీయూ రాష్ట్ర నాయకుడు మల్లికార్జున్ 4 ఓట్లతో గెలిచినట్లు చెప్పారు. ఈ మేరకు మల్లికార్జున్ మాట్లాడుతూ.. కార్మికుల పక్షాన సీఐటీయూ నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. వారి సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తానని చెప్పారు. ఈసందర్భంగా కార్యకర్తలు విజయోత్సవ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు మల్లేష్, యూనియన్ నాయకులు బాలేష్, తిరుపతి, గురుమూర్తి, ఉపేందర్, రమేష్, గోవింద్, సత్యనారాయణ, దృశ్యంత్, నాగరాజు పాల్గొన్నారు.

భూముల పరిహారం పెంచాలి

శివ్వంపేట(నర్సాపూర్): ట్రిపుల్‌ఆర్ కోసం భూములు కోల్పోతున్న రైతులకు పరిహారం పెంచాలని రైతులు డిమాండ్ చేశారు. బుధవారం మండల పరిధిలోని రత్నపూర్, సీతారం గ్రామ పంచాయతీల పరిధిలో ట్రిపుల్‌ఆర్ కోసం భూ సర్వే చేపట్టారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. భూములు కోల్పోతున్న రైతులకు ప్రభుత్వం ఇస్తామన్న పరిహారం సరిపోదన్నారు. కొన్నిచోట్ల పోజిషన్‌లో ఉన్న రైతులకు సంబంధించి రికార్డులో తప్పులు ఉన్నాయని వాటిని సరిచేసి, అసలైన రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలపై అధికారులు కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడించారు. రైతులకు పూర్తిస్థాయిలో సహాయం చేస్తామని భూముల సర్వేకు సహకరించాలని కలెక్టర్ రైతులకు సూచించారు. ఆర్‌డీఓ జగదీశ్వర్ రెడ్డి, తహసీలల్దార్ శ్రీనివాస్‌చారి రైతులకు నచ్చచెప్పి సర్వే సజావుగా జరిగేటట్లు ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఐ మైపాల్‌రెడ్డి, ఆర్‌ఐ లు కిషన్, సునీల్, సర్వేయర్లు యాదగిరి, కార్తిక్, తదితరులు ఉన్నారు.



రత్నపూర్‌లో సర్వేను పరిశీలిస్తున్న ఆర్‌డీఓ జగదీశ్వర్‌రెడ్డి

గుంతలు లోతుగా, వెడల్పుగా తీయాలి



వనమహోత్సవాన్ని పరిశీలిస్తున్న ఎంపీడీఓ

చిలప్‌చెడ్(నర్సాపూర్): వనమహోత్సవంలో భాగంగా గ్రామ శివారుల్లోని గుట్టలపై నాటే హరిత వనాల కోసం గుంతలు లోతుగా, వెడల్పుగా నీటి నిల్వ ఉండేలా తీసుకోవాలని ఎంపీడీఓ ఆనంద్ అన్నారు. బుధవారం ఆయన మండలంలోని చండూర్ గ్రామంలో వనమహోత్సవం, టోప్యా తండాలోని ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు జితేందర్, హన్మంతు, ఫీల్డ్ అసిస్టెంట్ సత్యం, తదితరులు పాల్గొన్నారు.

కళాశాలలో సమస్యలు పరిష్కరించండి

మెదక్ కలెక్టరేట్: పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మెదక్ కలెక్టరేట్‌లో జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారి సత్యనారాయణకు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అజయ్‌కుమార్ మాట్లాడుతూ.. కళాశాలలో మూత్రశాలలు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అలాగే విద్యార్థుల సంఖ్య పెరడంతో తరగతి గదులు సరిపడక లేక అవస్థలు పడుతున్నట్లు తెలిపారు. కళాశాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు చెప్పారు.



జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారికి వినతిపత్రం అందజేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

20వ రోజుకు చేరిన దీక్షలు



నర్సాపూర్ ఆర్‌డీఓకు తమ డిమాండ్లను వినతిపత్రం ద్వారా అందిస్తున్న రైతులు

నర్సాపూర్: రైతులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు బుధవారం నాటికి 20వ రోజుకు చేరాయి. దీక్షల్లో చిన్నచింతకుంట, చెన్నాపూర్, బ్రాహ్మణపల్లి గ్రామాలకు చెందిన రైతులు తదితరులు పాల్గొన్నారు. రైతులు చేపట్టిన రిలే నిరాహార దీక్ష శిబిరం వద్దకు ఎస్‌ఐ పుష్పరాజ్ బుధవారం వెళ్లి రైతులతో మాట్లాడారు. రైతులు ఆందోళన చెందొద్దందని, సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోతానని వారికి ఎస్‌ఐ చెప్పారు.

ఆర్‌డీఓకు వినతిపత్రం

నర్సాపూర్‌లో రిలే నిరాహారదీక్షలు చేస్తున్న రైతులతో బుధవారం చర్చలు జరిపామని ఆర్‌డీఓ జగదీశ్వర్‌రెడ్డి చెప్పారు. చర్చల్లో పాల్గొన్న రైతులు మహేశ్‌గౌడ్, నర్సింహరెడ్డి, రాంకిషన్, రాజమౌళి తదితరులు తమ డిమాండ్లను వినతిపత్రం ద్వారా అందజేశామన్నారు. వారి వినతిపత్రాన్ని కలెక్టర్‌కు పంపనున్నట్లు ఆర్‌డీఓ వివరించారు.

వైభవంగా బోనాలు

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని తునికిలో బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. బుధవారం గ్రామ దేవత దుర్గమ్మకు గ్రామస్తులు బోనాలు తీసి మొక్కులు చెల్లించుకున్నారు. డప్పు చప్పుడు శివసత్తుల పూనకాలతో అమ్మవారికి భక్తిశ్రద్ధలతో బోనాలు తీసి పూజలు చేశారు.

కస్తూర్బా పాఠశాలలో..

నర్సాపూర్ రూరల్: మండలంలోని చిప్పల్‌తుర్తి కస్తూర్బా గాంధీ పాఠశాల, కళాశాల విద్యార్థులు బుధవారం బోనాల పండుగ ఉత్సవాలు జరుపుకొన్నారు. విద్యార్థులకు చదువుతోపాటు ఆటపాటలు, సాంప్రదాయాలపై అవగాహన కల్పించామని ప్రత్యేక అధికారిని శ్వేత తెలిపారు.



బోనాలతో భక్తులు

రెండో విడత రుణమాఫీపై అవగాహన

నిజాంపేట(మెదక్): మండల కేంద్రంలోని రైతు వేదికలో రామాయంపేట మండల వ్యవసాయ సంచాలకురాలు వసంత సుగుణ రెండో విడత రైతు రుణమాఫీపై అవగాహన కల్పించారు. బుధవారం రైతులకు రుణమాఫీపై రైతుల సందేహాలను నివృతి చేశారు. కొత్తగా పాస్‌పుస్తకాలు తీసుకున్న వారు రైతుబీమాకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఏఈఓలు శ్రీలత, కావేరి, రైతులు పాల్గొన్నారు.



నిజాంపేట(మెదక్): మాట్లాడుతున్న ఏడీఏ

రైతుల మేలు కోసమే రుణమాఫీ

వెల్దుర్తి(తూప్రాన్): రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయానికి అధిక ప్రాధాన్యం ఇచ్చి రైతు మేలు కోరుతూ రుణమాఫీ పథకాన్ని అమలు చేస్తోందని కాంగ్రెస్ జిల్లా నాయకుడు నరేందర్‌రెడ్డి, మండలాధ్యక్షుడు మహేశ్‌రెడ్డి అన్నారు. వెల్దుర్తిలో ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం రైతు పక్షపాతిగా పనిచేస్తుందనడానికి చక్కటి నిదర్శనమన్నారు. సమావేశంలో నాయకులు మల్లేశం, సుధాకర్‌గౌడ్, బాలమల్లయ్య, మాణిక్యం, అశోక్ పాల్గొన్నారు.

పరిశ్రమల ఆవరణలో మొక్కలు నాటాలి



పరిశ్రమ ఆవరణలో మొక్కలు నాటుతున్న పరిశ్రమల జిల్లా మేనేజర్ కృష్ణమూర్తి

చిన్నశంకరంపేట(మెదక్): వన మహోత్సవంలో భాగంగా పరిశ్రమల ఆవరణలో లక్ష్యం మేరకు మొక్కలు నాటి, వాటిని సంరక్షించాలని జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ కృష్ణమూర్తి అన్నారు. బుధవారం మండలంలోని ఖాజాపూర్ గ్రామ శివారులోని కావేరి స్టీల్ పరిశ్రమ ఆవరణలో ఇండస్ట్రీయల్ మేనేజర్ రంగు పరమేశ్వర్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పరిశ్రమల ఆవరణలో మొక్కలను నాటాలన్నారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమ సిబ్బంది సంతోష్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు. అలాగే చిన్నశంకరంపేట తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో మెదక్ ఆర్‌డీఓ రమాదేవి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మన్నన్, ఉప తహసీల్దార్ మహేందర్‌గౌడ్, ఆర్‌ఐ చందరశేఖర్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

సేవా కార్యక్రమాలతో సంతృప్తి



శివ్వంపేట(నర్సాపూర్): గ్రామాల్లో చేపట్టే సేవా కార్యక్రమాలు ద్వారా సంతృప్తి లభిస్తుందని మాజీ జెడ్పీటీసీ మహేశ్‌గుప్తా అన్నారు. మండల పరిధిలోని రత్నపూర్ గ్రామంలో తాగునీటి ఎద్దడి నెలకొనడంతో బుధవారం తన సొంత నిధులతో రెండు బోరుబావుల తవ్వకం పనులు చేపట్టారు. ఈ సందర్భంగా మహేష్‌గుప్తాను గ్రామస్తులు సన్మానించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు శ్రీనివాస్‌గౌడ్, యాదగిరి, శంకర్, నాయకులు, లక్ష్మీనర్సయ్య, అశోక్‌గుప్తా, కొండల్, వీరేష్, రాంలుగౌడ్, శ్రీనివాస్, భాస్కర్, తదితరులు ఉన్నారు.

ఉచిత వైద్య శిబిరం

చేగుంట(తూప్రాన్): మండల కేంద్రమైన చేగుంట విశ్రాంత ఉద్యోగుల సంఘంలో బుధవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్థోపెడిక్ డాక్టర్ ప్రసాద్, ఆస్పత్రి డాక్టర్లు కిరణ్, దస్తగిరి, వైష్ణవి ఆర్థోపెడిక్ సమస్యలకు 55 మందికి ఉచిత పరీక్షలు నిర్వహించారు. 26 మందిని ఆస్పత్రికి తీసుకెళ్లి చికిత్స నిర్వహించనున్నట్లు మార్కెటింగ్ ఇన్‌చార్జి కుమారస్వామి తెలిపారు. కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కరణం నర్సింలు, నాగరాజు, సూర్యప్రకాశ్, నాగరాజు, రాములు, మహిపాల్, ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జయంతికి సెలువు ప్రకటించాలి

నర్సాపూర్: గిరిజనుల దైవం సంత్ రామారావు మహారాజ్ జయంతి రోజు సెలువు దినంగా ప్రకటించాలని గిరిజన విద్యార్థి సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు శివాజీనాయక్ డిమాండ్ చేశారు. ఆయన బుధవారం మాట్లాడుతూ బాల బ్రహ్మచారి శ్రీరామారావు మహారాజు జయంతిని సెలువు దినంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించాలని అన్నారు. ఆయన వెంట గిరిజన సంఘాల నాయకులు సిద్ధునాయక్, రవీందర్‌నాయక్, రాము నాయక్, నర్సింగ్‌నాయక్, నాజం నాయక్ తదితరులు ఉన్నారు.

ఉత్సవాలకు గడికోట ముస్తాబు

పెద్దశంకరంపేట(మెదక్): ఆషాఢమాసాన్ని పురస్కరించుకొని శుక్రవారం నిర్వహించే బోనాల పండుగను విజయవంతం చేయాలని గడికోట ఉత్సవ కమిటీ నిర్వాహకులు బుధవారం కోరారు. ఈ సందర్భంగా గడికోటలో ముళ్లపొదలను తొలగించి, పరిసరాలను శుభ్రం చేశారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొనాలని వారు కోరారు.

మెదక్‌రూరల్ ఎస్‌ఐగా లింగం

హవేళిఘణాపూర్(మెదక్): మెదక్ రూరల్ ఎస్‌ఐగా లింగం బుధవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. సిద్దిపేట జిల్లా తొగుట పోలీస్ స్టేషన్‌లో పని చేసిన ఆయన మెదక్‌రూరల్ ఎస్‌ఐగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ మాట్లాడుతూ.. ప్రజలకు శాంతిభద్రతల పరిరక్షణకు తనవంతుగా కృషి చేస్తానని పేర్కొన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తానని పేర్కొన్నారు.

సన్మానం

చిన్నశంకరంపేట(మెదక్): మండల కేంద్రంలోని సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ ఫోర్‌మెన్‌గా పనిచేస్తూ పదవి విరమణ పొందిన ధర్మకృష్ణను విద్యుత్ సిబ్బంది సన్మానించారు. బుధవారం సబ్‌స్టేషన్ ఆవరణలో కృష్ణ దంపతులను కార్మిక సంఘం సభ్యులు సన్మానించారు. కార్యక్రమంలో ట్రాన్స్‌కో ఏఈ సతీష్‌బాబు, సబ్ ఇంజనీర్ జీవన, లైన్ ఇన్‌స్పెక్టర్ దుర్గప్రసాద్, లైన్‌మెన్లు నాగరాజు, విజయ్, కార్మిక సంఘం నాయకులు ఉప్పర నర్సింగ్, సత్యనారాయణ, రమేశ్, అశోక్, ప్రతాప్‌రెడ్డి, ప్రవీణ్‌గౌడ్, భిక్షపతి, తిరుపతి పాల్గొన్నారు.

ఉప తహసీల్దార్ మహేందర్‌గౌడ్ బదిలీ

చిన్నశంకరంపేట(మెదక్): చిన్నశంకరంపేట ఉప తహసీల్దార్ మహేందర్‌గౌడ్ బదిలీ అయ్యారు. మెదక్ తహసీల్దార్ కార్యాలయానికి బదిలీపై వెళ్తున్న ఆయనను బుధవారం కార్యాలయ సిబ్బంది సన్మానించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మన్నన్, ఆర్‌ఐ చంద్రశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులు ఏగ్రేడ్ సాధించేలా చూడాలి

కౌడిపల్లి(నర్సాపూర్): విద్యలో వెనుకబడిన విద్యార్థులు ఏగ్రేడ్ సాధించేలా ఉపాధ్యాయులు మెరుగైన విద్యను అందించాలని మండల నోడల్ అధికారి బాలరాజు తెలిపారు. బుధవారం కౌడిపల్లి ఉన్నత పాఠశాలలో మండలలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులకు మొదటి రోజు న్యాస్(నేషనల అచీవ్‌మెంట్ సర్వే)పై శిక్షణ ఇచ్చారు. తెలుగు, గణితం, ఇంగ్లీష్ పరిసరాల విజ్ఞానంపై రిసోర్స్‌పర్సన్ ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్‌ఎంలు లలితాదేవి, సరోజ, ఫహీం, శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సమయపాలన పాటించాలి

కౌడిపల్లి(నర్సాపూర్): అంగన్‌వాడీ కేంద్రాల్లో టీచర్లు, ఆయాలు సమయపాలన పాటించాలని ఐసీడీఎస్ రాయిలాపూర్ సెక్టార్ సూపర్‌వైజర్ లక్ష్మి తెలిపారు. బుధవారం మండలంలోని పాంపల్లిలో సెక్టార్ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కేంద్రాల వారీగా జూలై నెలకు సంబంధించి రిపోర్టులు పరిశీలించారు. పిల్లలకు నాణ్యమైన విద్యతోపాటు పౌష్టికాహారం అందించాలని చెప్పారు.

బాధ్యతల స్వీకరణ

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని కంచన్‌పల్లి ప్రాథమిక పాఠశాల ఎల్ఎఫ్ఎల్ (లో ఫిమేల్ లిట్రసి) హెచ్‌ఎంగా ఎశెందర్‌రెడ్డి బాధ్యతలను స్వీకరించారు.

యువతకు అవకాశం ఇవ్వాలి

కౌడిపల్లి(నర్సాపూర్): గ్రామ పంచాయతీ ఎన్నికల్లో యువతకు అవకాశం ఇవ్వాలని కాంగ్రెస్ నాయకురాలు సుహాసినిరెడ్డిని కౌడిపల్లి యువకులు కోరారు. బుధవారం గ్రామానికి చెందిన జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ కార్యదర్శి కొడ శ్రీనివాస్ గుప్తా, యూత్ నాయకులు చంద్రం కృష్ణాగౌడ్, తిరుమలేశ్ తదితరులు సుహాసినిరెడ్డిని కలిశారు.

రాస్తారోకో చేసిన వారిపై కేసులు

శివ్వంపేట(నర్సాపూర్): రోడ్డు పై బైటాయించి వాహనదారులకు ఇబ్బందులకు గురిచేసిన వారిపై కేసులు నమోదు చేసినట్లు ఎస్‌ఐ మైపాల్‌రెడ్డి బుధవారం తెలిపారు. మండలంలోని వెంక్యా తండాకు చెందిన కుమార్ అనుమానస్పద స్థితిలో మంగళవారం మృతిచెందగా బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తామని చెప్పినా వినిపించుకోకుండా పోలీస్‌స్టేషన్ ఎదుట ఉన్న తూప్రాన్ - నర్సాపూర్ హైవే రాస్తారోకో చేసిన వారిపై కేసులు నమోదు చేసినట్లు చెప్పారు.

గ్రామాల్లో ఫీవర్ సర్వే

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని వివిధ గ్రామాల్లో వైద్యసిబ్బంది బుధవారం ఫీవర్ సర్వే నిర్వహించారు. మండలంలోని మహ్మద్‌నగర్‌లో ఏఎన్ఎం మజీదబేగం గ్రామంలో ఇంటింటికీ తిరిగి ఫీవర్ సర్వే చేశారు. పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రంలో సైతం సర్వే చేశారు. అనారోగ్యం ఉన్నట్లయితే పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేస్తామని చెప్పారు. దీంతోపాటు మండలంలోని రాయిలాపూర్, తునికి వైద్యసిబ్బంది ఫీవర్ సర్వే చేశారు.

అటవీ భూమి సమస్యలు పరిష్కరించాలి

శివ్వంపేట(నర్సాపూర్): మండలంలో నెలకొన్న అటవీ భూమి సమస్యలు పరిష్కరించాలని జిల్లా అటవీశాఖ అధికారి భోజిని కోరినట్లు మాజీ ఎంపీపీ హరికృష్ణ తెలిపారు. నూతనంగా నియమితులైన భోజిని బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి మండలంలోని పలు గ్రామాల్లో అటవీ భూములకు సంబంధించి నెలకొన్న సమస్యల గురించి వివరించినట్లు చెప్పారు.

చట్టాలపై అవగాహన అవసరం



నర్సాపూర్ రూరల్: అందరికీ హక్కులు, చట్టాలపై అవగాహన అవసరమని నర్సాపూర్ ఎస్‌ఐ పుష్పరాజ్ అన్నారు. బుధవారం మండలంలోని కాగజ్ మద్దూర్‌లో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు

రామాయంపేట(మెదక్): పట్టణంలోని మంజీరా విద్యాలయంలో హైదరాబాద్ సన్‌రిచ్ ఆస్పత్రి యాజమాన్యం బుధవారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్లు చరణ్, సంతోష్‌కుమార్ నాలుగు వందల మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు చేసి, మందులు అందజేశారు. పాఠశాల ప్రిన్సిపాల్ సురేశ్, కరస్పాండెంట్ జితేందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, శ్రద్ధాంజలి, వర్ధంతి, జయంతి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, నోటీసులు, బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక కొరకు సంప్రదించండి.
కె. లక్ష్మణ్
9502735264